25

# "దేవుని చచ్చినవారి రికార్డు"

## (6:1-4)

మనం నూతన భాగాన్ని పఠించ ఆరంభిస్తున్నాం. ముందు "శిక్షావిధిని" గూర్చి చదివాం. అందరు పాపం చేసి దేవుని నీతి యొక్క అవసరతలో నిలిచియున్నట్టు చూచాం. "నీతిమంతులుగా తీర్చబడుట" అని మనం పిలిచే తరువాత భాగంలో, జనులు నీతిమంతులుగా లెక్కించబడే దేవుని ఏర్పాటును పౌలు వివరించాడు. "పరిశుద్ధపరచ బడుట" అనే భాగానికి మనం యిప్పుడు సిద్ధంగా ఉన్నాం.

తాను రోమా పత్రికను చెప్పి వ్రాయించేటప్పుడు పౌలు ఎదుట అవుట్‌లైన్ ఏమీ లేదు. పత్రికలో అప్పటికప్పుడే కలిగిన విభజనలు లేవు. ఆలోచననుండి ఆలోచనకు అతడు జరిగాడు, కొన్నిసార్లు క్రొత్తదాన్ని ఆరంభించక ముందు ముందటి చర్చకు అతడు తిరిగి వచ్చాడు. ఈ హేతువునుబట్టి, విభజనల మధ్య అతి వ్యాప్తి కలిగింది. ఏదియేమైనా, పత్రికలోని వేర్వేరు భాగాల మీద పౌలు నొక్కి పలకడంలో విలువ ఉంది.

**నూతన అంశం మీద నోట్సు**

"పరిశుద్ధపరచబడుట" అనే పౌలు ఉపదేశానికి 6, 7 అధ్యాయాలు కేటాయించ బడ్డాయి. NASBలో "పరిశుద్ధపరచబడుట" అనే పదం ఈ అధ్యాయాలలో రెండు వచనాలలో కన్పిస్తాయి:

> ... అక్రమము చేయుటకై, అపవిత్రతకును అక్రమమునకును మీ అవయవములను దాసులుగా ఏలాగు అప్పగించితిరో, ఆలాగే *పరిశుద్ధత కలుగుటకై* యిప్పుడు మీ అవయవములను నీతికి దాసులుగా అప్పగించుడి (రోమా 6:19; నొక్కి చెప్పింది నాది).
>
> అయినను ఇప్పుడు పాపమునుండి విమోచింపబడి దేవునికి దాసులైనందున *పరిశుద్ధత కలుగుటయే* మీకు ఫలము; దాని అంతము నిత్యజీవము (రోమా 6:22; నొక్కి చెప్పింది నాది).

"పరిశుద్ధపరచబడుట" అనే పదం సామాన్య వాడుకలో లేనిది. చాల సంవత్సరాల క్రిందట, Glenn Wallace, Central church of Christ, Cleburne, Texasలో ప్రసంగిస్తున్నాడు. తన పరిచయపు మాటల్లో, "పరిశుద్ధపరచబడుట అనే అంశం మీద నేను నేడు మాట్లాడబోతున్నాను, పరిశుద్ధపరచబడిన ప్రతి ఒక్కరు దయచేసి లేచి నిలబడండి" అని అన్నాడు. 400 కంటె ఎక్కువమంది హాజరైయున్నారు, కాని ఒక పెద్ద సువార్తికుడు మాత్రమే లేచి నిలిచాడు.[1] వారు పరిశుద్ధపరచబడ్డారో లేదో ఎక్కువ మంది

అనిశ్చయతలో ఉన్నారు.

"పరిశుద్ధపరచబడడం" అనేది *hagiasmos* లోని *hagios*[2] నుండి తర్జుమా చేయబడింది. "పరిశుద్ధపరచబడినవారు" లేక "పరిశుద్ధులు" అని తర్జుమా చేయవచ్చు. 6:19, 22ల్లో అనేక తర్జుమాలలో "పరిశుద్ధపరచబడుటకు" బదులుగా "పవిత్రత" అని ఉంది (KJV; NIV).

విగ్రహారాధనకు సంబంధించిన మతాల్లో "దేవతలకు" సమర్పించబడినవాటిని *hagios* అని సూచించుతారు. దానికి సాధారణమైన అర్థం వచ్చింది: "వేరు చేయబడినది, ప్రత్యేకంగా ఉంచబడినది." క్రైస్తవులకు వర్తింపజేయబడినప్పుడు, దేవునిచే తన పరిశుద్ధ ఉద్దేశాల కొరకు "వేరుచేయబడినట్టు" అది సూచింపబడుతుంది. ఇందువలన, రోమా 6:19, 22ల్లో CJB యిలా అంది, "పరిశుద్ధపరచబడి, దేవునికొరకు ప్రత్యేకంగా ఉంచబడింది."

క్రొత్త నిబంధనలో "పరిశుద్ధపరచబడుట" (*hagiasmos*) అనేది రెండు ప్రాథమిక విధానాల్లో ఉపయోగించబడింది. మొదటిది, దేవుడు మనలను తన పిల్లలుగా చేసికొని, లోకంలోనుండి మనలను వేరుగా పెట్టడాన్ని సూచిస్తుంది (కొలొస్సయులకు 1:13, 14 చూడు). అప్పుడు, రక్షింపబడిన ప్రతి ఒక్కరు "పరిశుద్ధపరచబడినవారే"; ప్రతి ఒక్కడు "పరిశుద్ధుడే" (రోమా 1:7; 1 కొరింథీయులకు 1:2 చూడు). పరిశుద్ధపరచబడినవారెవరో లేచి నిలబడమని సోదరులు Wallace అడిగినప్పుడు, హాజరైన క్రైస్తవులందరు లేచి తమ పాదముల మీద నిలిచే హక్కు గలవారైయున్నారు.

ఏదియెలాగున్నా, "పరిశుద్ధపరచబడుట" అనేది క్రొత్త నిబంధనలో మరొక అర్థంలో కూడ వాడబడింది. మార్పు పొందే సమయంలో జరిగింపబడే *దైవికమైన* విధానాన్ని మాత్రమే గాక, జీవిత కాలమంతటిలో జరిగే *దైనిక* విధానాన్ని కూడ అది సూచిస్తుంది. "... పరిశుద్ధత కలిగియుండుటకు ప్రయత్నించుడి. పరిశుద్ధత లేకుండ ఎవడును ప్రభువును చూడడు" అని హెబ్రీ పత్రిక రచయిత తన పాఠకులను కోరాడు (హెబ్రీయులకు 12:14). క్రైస్తవులయ్యే సమయంలో, పౌలు యొక్క పాఠకులందరు దేవునిచే "ప్రత్యేకపరచబడ్డారు." ఇప్పుడు వారు ప్రత్యేకపరచబడిన జనులవలె *జీవించవలసి* ఉంటుంది.

మన అవుట్‌లైనులో "పరిశుద్ధపరచబడుట" అనే ఈ పదాన్ని రెండవ భావంలో మనం వాడుతున్నాం. నీతిమంతులుగా తీర్చబడడమంటే *సరిగా చేయబడుటయైయుండగా*, పరిశుద్ధపరచబడడం అనేది *సరిగా జీవించుటయై* ఉందని Richard Rogers చెప్పాడు.[3] R. C. Bell యింకో రకంగా అన్నాడు, నీతిమంతులుగా తీర్చడమనేది "మన కొరకైన దేవుని పనియైయుండగా," పరిశుద్ధపరచబడడం "మనలో దేవుని పనియైయున్నది."[4]

రోమా 6, 7లు పరిశుద్ధపరచబడు సూత్రాన్ని స్థాపిస్తాయి. ఈ అధ్యాయాలు పరిశుద్ధత "ఎందుకు" అనేదానిమీద కేంద్రీకరిస్తాయి: క్రైస్తవులు పరిశుద్ధమైన, పరిశుద్ధపరచబడిన జీవితాలను ఎందుకు జీవించాలో చర్చిస్తాయి. పత్రికలోని తరువాత భాగంలో, అంటే 12నుండి 16 అధ్యాయాలవరకు పరిశుద్ధపరచబడిన జీవితాన్ని ఎలా జీవించాలో అనే దానిమీద దృష్టిని నిలిపి, పరిశుద్ధపరచబడిన వ్యక్తుల జీవితాలు ఎలా ఉండాలో అభ్యాస సంబంధమైన ఉదాహరణలను పౌలు యిస్తాడు. ఈ పత్రికలోని చివరి భాగం యిలా

ఆరంభమౌతుంది: "కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమునుబట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను" (12:1; నొక్కి చెప్పింది నాది).

**ఈ పాఠంపై నోట్సు**

ఈ పాఠము 6:1–4ను చర్చిస్తూ పరిశుద్ధపరచబడడమనే అంశానికి పరిచయముగా పనిచేస్తుంది. దీన్ని నేను "దేవుని చచ్చినవారి రికార్డు" అని పిలువగోరుతున్నాను. ఎందుకంటే, ఈ అధ్యాయంలోని తొలి భాగంలో పౌలు మరణాన్ని నొక్కి చెప్తుతున్నాడు.[5] అధ్యాయం 6లో తొలి 11 వచనాలు చదివి, "మృతినొందెను," "మృతినొందెను," "మృతినొందెను" అంటూ ఎంత తరచుగా అపొస్తలుడు అన్నాడో గమనించు.

అమెరికాలో, స్థానిక వార్తా పత్రికకు సాధారణంగా చచ్చినవారిని తెలిపే భాగమొకటి ఉంటుంది, సమాజంలో యిటీవల చనిపోయినవారిని అందులో ప్రచురిస్తుంది.[6] ఆ వార్తా పత్రికలో నా భార్య ఈ భాగాన్ని చదువుతుంది. మేము Cleburne, Texasలో ఉండినప్పుడు, ఒక ఉదయం డేవిడ్ రోపర్ చనిపోయాడు, సమాధి కార్యక్రమాలు స్థానిక క్రీస్తు సంఘం కూడుకునే స్థలంలో జరుగుతాయని చదివి ఆమె దిగ్భ్రమచెందింది. అది మరియొక డేవిడ్ రోపర్ అనుకో; అయితే నా పేరు చచ్చినవారి భాగంలో ఆమె చూపడం ఎలాగైనా ఒక విధంగా ఉంటుంది.

ఏదియెలాగున్నా, "దేవుని చచ్చినవారి రికార్డులో" తన పేరు ఉన్నందుకు పౌలు సంతోషించాడు. "చచ్చినవారి రికార్డులో" నా పేరు, నీ పేరు కూడా ఉండాలని అతడెంతో కోరుతున్నాడు – ఎందుకంటే పాపము విషయమై చనిపోవుటను అతడు నొక్కి చెప్తుతున్నాడు. ఈ పాఠంలో ముందుకు సాగుతూ ఉండగా నా భావమేమో నీకు అర్థమౌతుంది.

## ప్రశ్న, జవాబు (6:1, 2)

రోమీయులకు పత్రికను వ్రాస్తూ, సాధారణంగా యూదుల్లోనుండి, పౌలు తరచుగా ఆక్షేపణలను ఎదురు చూచాడు. ఈ అధ్యాయంలో అతడు మరల ఆక్షేపణలను ఎదురు చూచాడు. ఆ "ఆక్షేపణలకు" అతనికి యూదుల పూర్వ చరిత్ర అయ్యుండవచ్చు (6:15; 7:7లను చూడు) – అయితే అతని వ్యాఖ్య బాప్తిస్మం పొందిన విశ్వాసులకు ఉద్దేశింపబడింది (4–11 వచనాలు చూడు).

**ప్రశ్న**

అధ్యాయం యిలా ఆరంభమౌతుంది, "ఆలాగైన ఏమందుము?" (1ఎ వచనం). అంటే, "గతంలో చెప్పినదానికి సంబంధించి మనం ఏమంటాం?" అతడు యింతకు ముందే ఏమన్నాడంటే, "పాపమెక్కడ విస్తరించెనో అక్కడ కృప అపరిమితముగా విస్తరించెను" అని (5:20). ఇప్పుడు అతడు జవాబును ఎదురు చూస్తున్నాడు: "కృప విస్తరింపవలెనని పాపమందు నిలిచియుందుమా?" (6:1బి), ఈ తీర్మానంలో దారి

తప్పిన లాజిక్ ఉంది: “పాపము కృపను విస్తరింపజేస్తుంది, ఎక్కువ పాపమైతే ఎక్కువ కృప. ఎక్కువైన కృప మంచిదే గనుక, ఎక్కువ పాపం కూడ ఎక్కువ కృపను తెస్తుంది.”

ప్రజలు యిలాగున రీజన్ చేస్తారా? ఆలాగున్నట్టుంది. దీనికి పేరుగాంచిన ఒక చారిత్రక ఉదాహరణ Grigori Rasputin (c. 1872-1916) రష్యా దేశపు సన్యాసి. రష్యా దేశపు Czarina Alexandra[7] నందు నమ్మికయుంచాడు. ఈ క్రింది రీజనింగ్‌తో భక్తిహీనమైన జీవిత విధానం మరియు పరిహాసముతో ప్రవర్తనతో ఈలాటి రీజనింగ్ చేశాడు:

(1) పాపం చేసేవారికి ఎక్కువ క్షమాపణ కావాలి.
(2) ప్రజలు మారుమనస్సు పొందినప్పుడు వారిని క్షమిస్తాడు.
(3) ఈ విధంగా ఎక్కువ పాపం చేసి తరువాత మారుమనస్సు పొందే ఒకడు ఇతర పాపులకంటే ఎక్కువగా దేవుని క్షమాపణా కృపను పొందుతాడు.

ఏదియెలాగున్నా, చరిత్రలో ఉదాహరణలు చూడడం అనవసరం. బహు ఉత్సాహంగా తన స్నేహితుడు తనతో చెప్పిన సంగతిని Glen Pace యిలా తెలిపాడు, “నేను యిప్పుడు కృపను కనుగొన్నాను!” అని ఆ మనుష్యుడు తరువాత తన భార్యను విడనాడాడు. “అవును, ఇది పాపమని బైబిలు చెప్పుచున్న సంగతి నాకు తెలుసు, అయితే కృప దాన్ని కప్పివేస్తుంది” అని అతడు Glen తో చెప్పాడు.[8]

బైబిలు కాలాల్లో కూడ అదేవిధంగా రీజనింగ్ చేసినట్టున్నారు. “భక్తిహీనులై మన దేవుని కృపను కామాతురత్వమునకు దుర్వినియోగపరచు” వారిని గూర్చి యూదా వ్రాశాడు (యూదా 4; గలతీయులకు 5:13 చూడు). దేవుని కనికరముపట్ల అలక్ష్య స్వభావాన్ని వర్ణించుతూ, Dietrich Bonhoeffer “చౌకబారు కృప”[9] ప్రయోగాన్ని రూపించాడు. కృప చౌకబారుగా ఉండడానికి బదులు; అది ఖరీదైనది: అది “ఖరీదైనది ఎందుకంటె వెంబడించడానికి అది మనలను పిలుస్తుంది, అయితే అది కృపగానే నిలిచిపోతుంది ఎందుకంటే యేసుక్రీస్తును వెంబడించడానికి అది మనలను పిలుస్తుంది”[10] అని అతడు వ్రాశాడు.

పౌలు ఉద్దేశము భక్తిహీనమైన జీవిత విధానాన్ని “సమర్థించడానికి” ప్రయత్నిస్తుందా? కావచ్చు – కాని అపొస్తలుని అవమానపరచ ప్రయత్నించడానికి ఆలాటి రీజనింగ్ ఉప యోగింపబడే అవకాశముంది. అధ్యాయం 3లో “ ‘మేలు కలుగుటకు కీడు చేయుదమని’ మేము చెప్పుచున్నామని, కొందరు మమ్మును దూషించి చెప్పుచున్న ప్రకారము మేమెందుకు చెప్పరాదు? …” అని పౌలు బ్రద్దలు కొట్టినట్టు మనం చూచాం (8 వచనం). కృపపై పౌలు ఉపదేశము పాపము చేయునట్లు జనులను ప్రోత్సహించిందని కొందరు వాదించారు.

**జవాబు**

“కృప విస్తరింపవలెనని పాపమందు నిలిచియుందుమా?” (6:1బి) అనే ప్రశ్నకు పౌలు ఎలా ప్రత్యుత్తరమిచ్చాడు? ఆ ప్రశ్నలో గుప్తమైయున్నవి అతని కలవరపెట్టాయి.

“అట్లనరాదు” (అదెన్నటికి కలుగకుండును గాక)! (2ఎ వచనం). “అది ఎంతటి ఘోరమైన ఆలోచన!” అని Phillips అంది.

క్రైస్తవులు పాపంనుండి తొలిగిపోవాలని పలు కారణాలను రోమా 6లో తెలిపాడు. మొదటిది, క్రైస్తవుడు “పాపము విషయమై చనిపోయాడు” అనేది. “పాపము విషయమై చనిపోయిన మనము ఇకమీదట ఏలాగు దానిలో జీవించుదుము?” అని పౌలు ప్రశ్నించాడు (2బి వచనం).

“ఇద్దరు ‘ఆదాములు’ ” అనే పాఠంలో “మరణము” (*thanatos*) అనే పదానికి అర్థం చర్చించాం. రోమా 6లో పౌలు “మరణము” అనే పదాన్ని అలంకారంగా ఉపయోగించి, మార్పుకు భౌతిక మరణాన్ని పోల్చాడు. చనిపోయిన జంతువును గూర్చి ఆలోచించు. దాని ముక్కు దగ్గర దానికి యిష్టమైన భోజనం పెట్టి చూడు, దానికి అది జవాబివ్వదు (స్పందించదు). ఎందువలనంటే, అది చచ్చిపోయింది. ఆలాగే, దేవునినుండి నిన్ను లాగివేయాలని పాపము నిన్ను లాలన చేసినప్పుడు నీవు దానికి అనుకూలంగా స్పందించ కూడదనే భావంతో పౌలు చెప్పుతున్నాడు.

అన్ని అలంకారాలవలె, ఈ అలంకారాన్ని కూడ బహు దూరంగా ఒత్తకూడదు. చనిపోయిన జంతువు ప్రేరేపణలకు స్పందించలేనట్టే, క్రైస్తవులు శోధనలకు స్పందించగల శక్తిలేనివారౌతారని పౌలు చెప్పనుద్దేశించలేదు. దానికి భిన్నంగా, వారు పాపము విషయమై మృతులైనందున, దాని దురాశలకు లోనగునట్లు వారి మర్త్య దేహాలతో పాపాన్ని ఏలనియ్యకండి అని తన క్రైస్తవ పాఠకులకు పౌలు తెలిపాడు. వారి అవయవాలను దుర్నీతికి సాధనములుగా వారు ఉపయోగింపకూడదు (11–13 వచనాలు). ఆ పరిస్థితి తరచుగా యిలా చెప్పబడింది: “మనం పాపం విషయమై చనిపోయాం, కాని పాపం మరణం విషయంలో చనిపోలేదు.”

క్రైస్తవుడు పాపము చేయలేడు అని పౌలు చెప్పడం లేదు, కాని వారు పాపం చేయకూడదని అతడంటున్నాడు. పాపము విషయమై చనిపోయిన నూతన అంతస్థుకు పాపపు జీవిత విధానం పరస్పర విరుద్ధమైనది. రాసిందేమంటే, “అనేకమంది క్రైస్తవులు (పాపానికి) చనిపోయారన్న సంగతి వారికి తెలియదు, అందువలన వారు దాన్ని ప్రదర్శించరు”[11] అని.

ఈ సందర్భంలో పౌలు మరణమనే అలంకారాన్ని ఎందుకు ఉపయోగించాడు? అతని ప్రాథమిక ఉద్దేశం మార్పును యేసు సిలువకు ముడివేయడమైయుంది. క్రీస్తు పాపులకొరకు చనిపోయినట్టే (5:6–8), మనమును పాపమునకు చనిపోవాలి. కృపద్వారా రక్షింపబడినవారి అంతస్థు తటాలున మారిన విషయాన్ని నొక్కి చెప్పడానికి కూడ పౌలు ఈ అలంకారాన్ని ఉపయోగించియుండవచ్చు. భౌతిక మరణం ద్వారా చెప్పేదానికంటే ఎక్కువ ఉత్సాహముగా మరి నిశ్చయముగా ఆ మార్పును గూర్చి ఆలోచించడం కష్టమౌతుంది.

## చర్య, దాని ఫలితం (6:3, 4)

ఇది మనలను ఒక ప్రాముఖ్యమైన ప్రశ్నకు తోడుకొని వస్తుంది: ఎప్పుడు, ఎలా మనం "పాపము విషయం చనిపోయాం"? అనేక సంగతులు ప్రస్తావించవచ్చు. మన పాపము క్రీస్తును సిలువకు మేకులతో కొట్టించిన విషయాన్ని గ్రహించి పాపము పట్ల మన స్వభావపు మార్పును గూర్చి మనం మాట్లాడవచ్చు (1 కొరింథీయులకు 15:3). దైవికమైన జీవితాన్ని జీవించే వాంఛను విశ్వాసము మారుమనస్సులు ఎలా పుట్టిస్తాయో మనం చర్చించవచ్చు (అపొస్తలుల కార్యములు 26:20). ఆత్మచేత "శరీర కార్యములు చంపివేయబడునట్టు" మనకు దేవుని ఆత్మ ఎలా సహాయం చేస్తాడో మనం తప్పక మాట్లాడవచ్చు, మాట్లాడాలి (రోమా 8:13).

**కార్యము**

ఏదియెలాగున్నా, పౌలు మనస్సులో ప్రత్యేకమైనది ఏదో ఉంది. "మనం పాపము విషయమై చనిపోయినవారమనడంలో" తన భావం విషయంలో ఏ సందేహాన్ని మిగల్చ లేదు. సిలువకు మన ఆరంభ స్పందన యొక్క ఉన్నత స్థాయికి అతడు వెంటనే కదలిపోయాడు: (అది) బాప్తిస్మం.

> క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా? కాబట్టి తండ్రి మహిమవలన క్రీస్తు మృతులలోనుండి యేలాగు లేపబడెనో, ఆలాగే మనమును నూతనజీవము పొందినవారమై నడుచుకొనునట్లు, మనము బాప్తిస్మమువలన మరణములో పాలుపొందుటకై ఆయనతో కూడ పాతిపెట్టబడితిమి (6:3, 4).

John R. W. Stott యిలా అభిప్రాయపడ్డాడు, "పాపము విషయములో మనం చనిపోయిన విధానంలో మన బాప్తిస్మం మనలను క్రీస్తుతో ఆయన మరణమందు ఏకం చేసింది."[12]

ఈ పత్రికలో "బాప్తిస్మం" అనేది మొదటిసారిగా తగిలింది, గనుక క్లుప్త పద పఠనం అవసరమైయుంటుంది. "బాప్తిస్మం" అనేది *baptisma* లేక *baptismos* అనే పదాలనుండి వచ్చింది. "బాప్తిస్మమిచ్చు," "పొందు" అనేవి *baptizo* నుండి వచ్చాయి. వీటన్నిటికి మూలము *bapto,* అంటే "ముంచు." *Baptizo* అంటే, "నీట ముంపు" అనే అర్థం వస్తుంది. *Baptisma* అంటే "ముంచుట," *baptismos* అనేది ముంచు కార్యాన్ని సూచిస్తుంది.[13] "ఆది సంఘంలో బాప్తిస్మం యిచ్చే పద్ధతి ముంచడమేనని చరిత్రకారులు ఏకీభవిస్తారు."[14] అందువలన, CJB 6:3, 4ను యిలా తర్జుమా చేస్తుంది: "మెస్సీయ (యేసు)లోనికి *ముంచబడిన* మనమందరము ఆయన మరణములోనికి *ముంచబడితిమని* మీరెరుగరా? ఆయన మరణములోనికి *ముంచబడడం* ద్వారా మనమాయనతో కూడ పాతిపెట్టబడ్డాం …" (నొక్కి చెప్పింది నాది).

బాప్తిస్మం యొక్క ప్రాముఖ్యతను గూర్చి యిది బహు బలమైన లేఖన భాగమైనందున, కొద్దిమంది రచయితలు "ఆత్మ సంబంధమైన" బాప్తిస్మాన్ని లేక "ఆత్మలో" బాప్తిస్మమును ఈ వచనాలు సూచించినట్టు అభిప్రాయపడ్డారు. అయినా, ఈ బాప్తిస్మము గ్రేట్ కమీషన్‌కు

సంబంధించిన నీటి బాప్తిస్మముగా పేరుగాంచిన పండితులు తలంచుతున్నారు. ఉదాహరణకు Douglas J. Moo యిలా రాశాడు, "పౌలు సాధారణంగా *baptizo* అనే క్రియా వాచకాన్ని క్రైస్తవ నీటి బాప్తిస్మాన్ని సూచించడానికి ఉపయోగిస్తాడు. అంతేగాక, 'బాప్తిస్మము' (Gk. *baptisma*) అనే వచనం 4లోని నామవాచకం దాదాపు అన్ని వేళల యిదే అర్థం కలిగియుంది."[15] " 'బాప్తిస్మము' మరియు 'బాప్తిస్మము పొందు' అనే పదాలు ఎక్కడ తటస్థించినా, బాప్తిస్మము ఎందులోనికి జరుగుతుందో అనే మూల వస్తువును ప్రస్తావించకుండగనే, అది నీటి బాప్తిస్మాన్నే సూచిస్తుంది"[16] అని Stott అన్నాడు. ఈ విధంగా, ఈ లేఖన భాగంలో "బాప్తిస్మం పొందిన" అనేదాన్ని "ముంచడం పొందిన" అని తర్జుమా చేయడం మాత్రమే గాక, చట్ట బద్ధంగా "[నీటిలో]" అనేదాన్ని కూడ చేర్చవచ్చు.

ఈ పాయింటులో పౌలు నీటి బాప్తిస్మాన్ని పరిచయం చేసినందుకు కొంతమంది రచయితలు ఆశ్చర్యపోయారు. " 'యేసుక్రీస్తునందు నమ్మికయుంచినవారందరు ఆయన మరణముతో ఏకం చేయబడ్డారని' … 'మన విశ్వాసం ద్వారా ఆయన మరణములోనికి సమాధి చేయబడ్డామని' మనం ఎదురు చూచియుండేవారమేనని" ఒక వ్యక్తి అన్నాడు.[17] ఏదియెలాగున్నా, 1నుండి 5 అధ్యాయాలవరకు "విశ్వాసం మాత్రమే" అని వ్యాఖ్యానించే వారికి బాప్తిస్మం పరిచయం చేయబడడం ఆశ్చర్యాన్ని కలిగించింది. రక్షించు విశ్వాసంలో విధేయత చేర్చబడుతుందని గ్రహించినవారికి (రోమా 1:5; 16:26), విశ్వాసాన్ని వ్యక్తపరచేదిగా బాప్తిస్మాన్ని గూర్చి పౌలు మాట్లాడడం ఆశ్చర్యాన్ని కలిగించదు. గ్రేట్ కమీషన్ను ప్రభువు జారీ చేయడంలో రక్షణకు విశ్వాసం, బాప్తిస్మాన్ని జతచేశారు: "నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును" (మార్కు 16:16ఎ).

దేవుడు జారీ చేసిన ఆదేశాలకు సంబంధించి జనులు వాటి కొనలకు వెళ్లినందువలన బాప్తిస్మం చుట్టుకొని ఎక్కువ వివాదం పుట్టింది. బాప్తిస్మాన్ని "సంస్కారముగా" చేసి కథోలిక్కులు ఒక కొనకు వెళ్లారు – విశ్వాసానికి వేరుగాను పాల్గొనేవానికి సంబంధం లేకుండగను కర్మకాండ కృపను తెస్తుందని అంటారు. వారు శిశువులకు "బాప్తిస్మమియ్య వచ్చునని" "Limbo" నుండి ఆ శిశువుల ఆత్మలను "రక్షించవచ్చునని" వారంటారు. ప్రొటెస్టాంటువారు వేరొక విశ్వాసపు కొనకు వెళ్లి, గురుతుగా ఉన్నదానికంటె బాప్తిస్మం హెచ్చు కాదని తలంచసాగారు. నేను చిన్న బాలుడుగా ఉండినప్పుడు, అంతరంగ శుద్ధీకరణకు బాప్తిస్మము వెలుపటి గురుతు అని మతశాఖల ప్రసంగీకులు అనేవారు. ఈ రెండు కొనలకు మధ్యన బాప్తిస్మంపై బైబిలు భావన ఉంది: రక్షణ కొరకైన దేవునిచే యివ్వబడిన ఆదేశము మరియు విశ్వాసాన్ని వ్యక్తపరచడం (విశ్వాసం లేకుంటే అది విలువ లేనిదైయుంటుంది). బైబిలు బాప్తిస్మమందు ఏమి చిక్కుబడియుందో దాన్ని 6:3, 4 కంటె శ్రేష్ఠంగా వ్యక్తపరచగలిగే ఏ లేఖనమూ లేదు.

**ఫలితం**

ఆ లేఖన భాగం యిలా ఆరంభమౌతుంది, "క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము …" (3ఎ వచనం). అంతకు ముందు పౌలు రోముకు ఎన్నడూ వెళ్లలేదు (1:13), కాని రోములోని క్రైస్తవులు బాప్తిస్మము పొందియుంటారని నమ్ముతున్నాడు.

యేసునందు విశ్వాసముంచినవారికి బాప్తిస్మం సాధారణమైన ప్రత్యుత్తరమని యిది సూచిస్తుంది. F. F. Bruce వ్రాసిందేమంటే, "పౌలు రచనల్లో బాప్తిస్మానికి యిది మరియు యితర రెఫరెన్సులనుండి క్రైస్తవ జీవితంలో బాప్తిస్మాన్ని ఇష్ట ప్రకారమైన 'అదనం' కాదని తేటగా ఉంది."[18] క్రొత్త నిబంధన యివ్వబడే కాలంలో, "బాప్తిస్మం పొందని క్రైస్తవుడు" అనేది లేనే లేదు.

బాప్తిస్మం పొందినవారి సంఖ్యలో పౌలు కూడ తన్నుతాను చేర్చుకున్నట్టు గుర్తించు, "బాప్తిస్మము పొందిన మనమందరం." ముప్పైయో లేక ఎన్నో ఏండ్ల క్రిందట దైవ ప్రేరేపితుడైన ఒక సువార్తికుడు అతనితో యిలా అన్నాడు, "నీవు తడవుచేయుట ఎందుకు? లేచి ఆయన నామమునుబట్టి ప్రార్థనచేసి బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగివేసి కొనుము" (అపొస్తలుల కార్యములు 22:16). ఆ సందర్భంలో "అతడు లేచి బాప్తిస్మం పొందాడు" (అపొస్తలుల కార్యములు 9:18).

బాప్తిస్మం పొందిన తనను, యితరులను సూచించుచు, అతడు యిలా అన్నాడు, "క్రీస్తుయేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము …" (రోమా 6:3; నొక్కి చెప్పింది నాది).[19] "క్రీస్తునందు" ఉండడమంటే యేసుతో వ్యక్తిగతమైన సంబంధం కలిగియుండుట అని అర్థం (యోహాను 15:5 చూడు). గలతీయ క్రైస్తవులకు పౌలు యిలా తెలిపాడు, "క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొనియున్నారు" (గలతీయులకు 3:27). క్రీస్తుతో వ్యక్తిగతమైన రక్షింపబడే ఈ బాంధవ్యం రోమా 6 అంతటిలో నొక్కి చెప్పబడింది:

3 వచనం – "… క్రీస్తుయేసు లోనికి బాప్తిస్మముపొందిన … ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిరి. …"
4 వచనం – "… బాప్తిస్మమందు ఆయనతో కూడ పాతిపెట్టబడినవారై. …"
5 వచనం – "… ఆయనతో ఐక్యము గలవారై. …"
6 వచనం – "… ఆయనతో కూడ సిలువ వేయబడెనని. …"
8 వచనం – "… మనము క్రీస్తుతో కూడ చనిపోయిన యెడల … ఆయనతో కూడ జీవించుదుము. …"

William Barclay యిలా రాశాడు, "మనం గాలిలోను, గాలి మనలోను లేకుంటే భౌతిక జీవితాలను మనం జీవించలేం; [ఆలాగే] మనము క్రీస్తునందును, క్రీస్తు మన యందును లేకుంటే [కొలొస్సయులకు 1:27 చూడు], దేవుని జీవితాన్ని మనం జీవించలేం."[20]


వచనం 3లో యిప్పటివరకు, తన పాఠకులు ఎరిగిన సంగతులనే పౌలు వారికి తెలిపాడు. అతడు ఆ వాక్యాన్ని పూరించుతుండగా, వారు ఆలోచించిన సంగతిని వారికి తెలిపియుండవచ్చు: క్రీస్తుయేసులోనికి బాప్తిస్మము పొందినవారందరు "ఆయన మరణము లోనికి బాప్తిస్మము పొందిన" సంగతి (3సి వచనం). ఈ విధంగా ఈ క్రైస్తవులు "పాపమునకు ఎప్పుడు ఎలా మృతిపొందారో" అనే విషయాన్ని అతడు చర్చించనారంభించారు. వారు

బాప్తిస్మం పొందినప్పుడు, యేసు మరణములోను అందలి ఫలితాలలోను వారు పాలుపొందారు.


1 కొరింథీయులకు 15లో సువార్త యొక్క కేంద్ర స్థానము క్రీస్తు మరణము, సమాధి, పునరుత్థానములై ఉన్నట్టు పౌలు వ్రాశాడు:

> మరియు సహోదరులారా, నేను మీకు ప్రకటించిన సువార్తను మీకు తెలియపరచు చున్నాను. ...
>
> నా కియ్యబడిన ఉపదేశమును మొదట మీకు అప్పగించితిని. అదేమనగా, లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపములనిమిత్తము మృతిపొందెను, సమాధి చేయబడెను, లేఖనముల ప్రకారము మూడవదినమున లేపబడెను (1 కొరింథీయులకు 15:1–4).

సువార్త సందేశంలోని మూల విషయాలు ఈ క్రింది పటము రూపంలో ప్రదర్శించబడ్డాయి: "మ" అనేది "మరణాన్ని," "స" అనేది "సమాధిని," "పు" అనేది "పునరుత్థానాన్ని" సూచిస్తాయి.




అతి ముఖ్యమైన ఆ సంభవాలకు మన బాప్తిస్మము ఎలా ప్రతిచర్య అయ్యిందో పౌలు రోమా 6లో చూపించాడు. ఇక్కడ చెప్పబడినట్టు మొదట, మనం యేసు మరణంలో పాలుపొందుతాం:





మనం పాపమందు చనిపోయాం (ఎఫెసీయులకు 2:1), కాని బాప్తిస్మమందు మనం పాపం విషయమై చనిపోయాం. "మన ప్రాచీన పురుషుడు ఆయనతో కూడ సిలువ వేయబడినట్టు" పౌలు 6వ వచనంలో చెప్పాడు.

యేసు మరణించిన తరువాత, ఆయన సమాధి చేయబడ్డాడు. పౌలు ఈ సమాంతరాన్ని గీచాడు: "మనము బాప్తిస్మమువలన మరణములో పాలు పొందుటకై ఆయనతో కూడ పాతిపెట్టబడితిమి" (4ఎ వచనం). సమాధి చేయబడడం మనము నీళ్లయందు ముంచబడడంతో సంబంధం కలిగియున్నట్టు అనేకమంది రచయితలు

గుర్తించారు. James Macknight యిలా రాశాడు, "బాప్తిస్మమందు, బాప్తిస్మం పొందే వ్యక్తి నీళ్ల క్రింద పాతిపెట్టబడ్డాడు."[21] చిలకరింపును ఆచరించేవారు అంగీకరించవలసిన దేమంటే, పాతిపెట్టబడడం అనే సింబాలిజంకు "చిలకరింపు నిజంగా సంసిద్ధంగా సహాయం చెయ్యలేదు."[22]


బాప్తిస్మపు నీళ్లయందు మనం పాతిపెట్టబడినప్పుడు, పాపము విషయమై చనిపోయినది పూర్తియౌతుంది:




నీటి సమాధి చేయబడడం "మరణములోనికని" పౌలు నొక్కి చెప్పాడు (4బి వచనం), మరల, మనం చేసేదానికిని, క్రీస్తు చేసేదానికిని మధ్యగల సన్నిహిత సంబంధాన్ని తిరిగి వక్కాణించాడు. "ఆయనకు సంభవించిందంతా మనకు సంభవించినట్టు ఆలోచించే లాగున."[23]

మూడవ దినమున, క్రీస్తు మృతులలోనుండి లేపబడ్డారు గనుక పౌలు యిలా కొనసాగించాడు, "కాబట్టి తండ్రి మహిమవలన క్రీస్తు మృతులలోనుండి యేలాగు లేపబడెనో, ఆలాగే మనమును నూతన జీవము పొందినవారమై ..." (4సి, డి వచనం) క్రీస్తు మృతులలోనుండి లేపబడిన ప్రకారము, బాప్తిస్మము యొక్క "నీటి సమాధినుండి" మనమును లేపబడ్డాం. పౌలు కొలొస్సయులకు వ్రాస్తూ, "మీరు బాప్తిస్మమందు ఆయనతో కూడ పాతిపెట్టబడినవారై ఆయనను మృతులలోనుండి లేపిన దేవుని ప్రభావమందు విశ్వసించుట ద్వారా ఆయనతో కూడ లేచితిరి" అని అన్నాడు (కొలొస్సయులకు 2:12).

ఈ కార్యము జరిగించడం పూరించిన చిత్రం క్రింద ఉంది:



బాప్తిస్మాన్ని గూర్చి పౌలు రోమా 6లో ఏమి బోధించాడో దానిపై Anders Nygren యిలా కామెంటు చేశాడు:

> బాప్తిస్మం పొందినవాడు నీళ్లలో ముంచబడినప్పుడు, ఆ కార్యము "క్రీస్తుతో" సమాధి చేయబడినట్టు సూచిస్తుంది; అతడు తిరిగి నీళ్లలోనుండి వెలుపలికి వచ్చినప్పుడు, అది "క్రీస్తుతో" పునరుత్థానాన్ని సూచిస్తుంది. ఆ హేతువునుబట్టి, "సింబాలిక్" అని సాధారణంగా ఆ పదాన్ని వాడే భావంతో బాప్తిస్మం యొక్క పౌలు భావనను తలంచితే అది పూర్ణంగా తప్పుగా తెలియ చెప్పినట్టేయుంటుంది. ఎందుకంటె, పౌలు ప్రకారం, బాప్తిస్మమందు కేవలం (సింబాలిక్) చిహ్నమైన వర్ణనలతో కాక, మనం వాస్తవాలతో పొత్తు కలిగినవారమై ఉంటాం. బాప్తిస్మం దేనికి చిహ్నమైయుంటుందో, అది కూడ వాస్తవంగా సూచిస్తుంది, మరియు అది సరిగ్గా బాప్తిస్మం ద్వారానే … గతంలో మనం క్రీస్తు శరీరములో అవయవములము కాము; బాప్తిస్మం ద్వారా మనం ఆలాగు ఔతాం మరియు అప్పటినుండి శిరస్సుతో విడదీయబడకుండ (ఆయనకు) చెందినవారమై యుంటాం.[24]

నేను ముందుగా చెప్పినట్టే, 6:3, 4 బాప్తిస్మం మీద శక్తివంతమైన లేఖన భాగమైయుంది. మరియు మన రక్షణకొరకైన దేవుని ఏర్పాటులో దాని స్థలము (శక్తివంత మైనదైయుంటుంది). ఈ లేఖన భాగము యొక్క శక్తిని ఎక్కువమంది వ్యాఖ్యానకర్తలు కాదనలేరు. విశ్వాసపు ప్రత్యుత్తరంలో బాప్తిస్మము అత్యవసరమైన భాగమని చెప్పడానికి వారు సంకోచిస్తారు, కాని అనేకులు అది నిజమని బహు దగ్గరగా ఒప్పుకొంటారు:

- "పెద్ద అనుభవములో క్రొత్త నిబంధన నీటి బాప్తిస్మాన్ని ఒక భాగమైనట్టు తెలుపుతుంది, దీన్ని [James] Dunn 'మార్పు – ఆరంభమని' పిలుస్తాడు" (Douglas J. Moo).[25]
- "క్రీస్తునందు విశ్వాసము, బాప్తిస్మము అనేవి నిజంగా, రెండు వ్యత్యాసమైన అనుభవాలు కావు గాని ఒక మొత్తంలోని భాగాలైయున్నాయి" (F. F. Bruce).[26]
- "[క్రొత్త నిబంధన] కాలాల్లో మార్పును బాప్తిస్మం ఎంత సన్నిహితంగా వెంబడించిందంటే ఆ రెండును ఒక్క సంఘటనలో భాగంగా భావించబడ్డాయి" (Walter W. Wessel).[27]

ఏదియెలాగున్నా, మన మూల వాక్యంలో పౌలు యొక్క ఉద్దేశం బాప్తిస్మం యొక్క ఆవశ్యకతను రుజువు చేయడం కాదు; ఈ పత్రిక యొక్క ఆది పాఠకులు బాప్తిస్మపు అవసరతను ప్రశ్నించినవారెవ్వరూ లేరు. పౌలు పాయింటు ఏమంటే, మన పాపములు కడిగివేయబడ్డాయనే తెలివి దైవభక్తి గల జీవితాలు జీవించడానికి మనకు బుద్ధి పుట్టించాలి. "నూతన జీవము పొంది నడుచుకొనడానికి"[28] మనం బాప్తిస్మపు నీటినుండి లేపబడ్డాం (4డి వచనం; నొక్కి చెప్పింది నాది).

మనం "క్రీస్తులోనికి" బాప్తిస్మం పొందాం (3బి వచనం). "క్రీస్తునందు" మనము "నూతన సృష్టి పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను" (2 కొరింథీయులకు 5:17). దేవునితో మనకు నూతన బాంధవ్యం ఏర్పడింది; మనకు నూతన దీవెనలు అనుగ్రహింప

బద్దాయి; మనకు నూతన శక్తి ఉంది. "ఇదిగో సమస్తమును క్రొత్తవాయెను" (2 కొరింథీయులకు 5:17; KJV)! ఐతియొపీయుడైన నపుంసకుడు బాప్తిస్మం పొందిన తరువాత "సంతోషించుచు తన త్రోవను వెళ్లడంలో" ఆశ్చర్యం లేదు (అపొస్తలుల కార్యములు 8:39).

మనము "నూతన జీవము" కలిగియున్నందున, ఆలాగున మనం నడుచుకొనవలసిన వారమైయున్నాం. బాంధవ్యంలో మార్పు మన జీవితాల్లో మార్పును తేవలసియుంది. "జీవితపు నూతన మార్గంలో మన పాదములు నిలుపవలసినవారమై ఉన్నామని" NEB అంటుంది (4డి వచనం). కొలొస్సయులకు తమ బాప్తిస్మాన్ని గూర్చి పౌలు యిలా రాశాడు,

> మీరు క్రీస్తుతో కూడ లేపబడినవారైతే పైనున్నవాటినే వెదకుడి, అక్కడ క్రీస్తు దేవుని కుడిపార్శ్వమున కూర్చుండియున్నాడు. పైనున్న వాటిమీదనేగాని, భూసంబంధమైన వాటిమీద మనస్సు పెట్టుకొనకుడి; ఏలయనగా మీరు మృతిపొందితిరి, మీ జీవము క్రీస్తుతో కూడ దేవునియందు దాచబడియున్నది (కొలొస్సయులకు 3:1–3).

ఒక స్త్రీకి బాప్తిస్మమిచ్చినదాని గూర్చి Glen Pace యిలా చెప్పాడు. అతడు ఆమెను నీళ్లలోనుండి లేపిన తోడనే, ఆమె తన చేతులు ఆకాశముతట్టు ఎత్తి, "దేవా, దీనికి నేను నా జీవితంలో మిగిలిన దినములన్నిటను నమ్మకముగా ఉండునట్లు సహాయము చేయుము" అని చెప్పింది![29] మనలో ప్రతి ఒక్కరు ప్రార్థించవలసిన ప్రార్థన యిది.

## ముగింపు

తరువాత పాఠంలో, మనం బాప్తిస్మం పొందినప్పుడు ఏమి జరుగుతుంది, అది మన జీవితాల్లో ఎట్టి ప్రభావాన్ని కలిగియుండాలో తిరిగి పఠించుదాం. ప్రస్తుతానికి, 6వ వచనంవైపు చూద్దాం: "మన ప్రాచీన స్వభావము ఆయనతో కూడ సిలువ వేయబడెనని యెరుగుదుము." ఈ వచనంలోని సెంటిమెంట్ గలతీయులకు 2:20లోని పౌలు మాటల్లో కన్పిస్తుంది: "నేను క్రీస్తుతో కూడ సిలువవేయబడియున్నాను; ఇకను జీవించువాడను నేను కాను, క్రీస్తే నాయందు జీవించుచున్నాడు. …"

భక్తిహీనమైన అవినీతి జీవితాన్ని జీవించిన ఒకడు యేసునందు నమ్మికయుంచ వచ్చాడు. ఒకరోజు, అతడు వీధిలో నడుచుకొంటూ పోతున్నాడు. గతంలో అతడు జారత్వం జరిగించిన స్త్రీని కలిసాడు. ఆ స్త్రీ అతనివైపు సరస సల్లాపంగా చిరునవ్వు లొలికింది. అతడు దానికి అనుకూలంగా బదులియ్యక పోగా, "నీవు నన్ను గుర్తుపట్ట లేదా? నేను ఆమెను" అని అంది. అతడు సాగిపోతూ, "అవును, కాని యికను నేను కాదు" అని అతడన్నాడు.[30]

"దేవుని చచ్చినవారి రికార్డు" అనే మన పాఠాన్ని ఒక ప్రశ్నతో ముగించుదాం: "నీ పేరు 'దేవుని చచ్చినవారి రికార్డులో ఉందా'?" మారుమనస్సు పొందిన విశ్వాసిగా బాప్తిస్మము పొంది పాపము విషయంలో చనిపోయావా? లేఖనానుసారంగా నీవు బాప్తిస్మం పొందియున్నట్టయితే, దేవుడు ప్రసాదించిన నూతన జీవము పొంది నడుచుకొంటున్నావా?

నీ పేరు "దేవుని చచ్చినవారి రికార్డులో" లేకున్నట్టయితే, ప్రభువునొద్దకు రమ్మని నిన్ను కోరుతున్నా – లేక నేడే – ఆయన యొద్దకు తిరుగుమని నిన్ను బతిమాలుతున్నాను.

---

## సువార్తికులకు, ఉపదేశకులకు నోట్సు

ఈ పాఠము, తరువాత రాబోయే రెండును ఒకే పాఠంగా చేయవచ్చు. రాబోయే పాఠాల చర్చనీయాంశాలను పాఠాలుగా ఉపయోగించి, రోమా 6 భాగాలుగాని, మొత్తంగా గాని చదివే యితర మార్గాలున్నాయి. "నీవు పాపము చేయకుండడానికి కారణాలు" అని నీవు ప్రసంగించవచ్చు. ఈ అధ్యాయం మీద Coy Roper "గొప్ప రూపాంతరము"[31] అనే పేరు పెట్టాడు. "నీవు ఎరుగవలసిన నాలుగు సంగతులు" (6:3, 6, 9, 16 చూడు) అంటూ "ఎరుగుట" అనే దానిమీద కొందరు నొక్కి చెప్పారు. "లేని మూడు సంగతులు, అవి ఎన్నడును కూడదు" అనేది మరొక విధానం (6:1, 2, 15; 7:7లను చూడు).

బాప్తిస్మం మీద పౌలు ఉపదేశాన్ని కొందరు తప్పుపట్టారు. క్రైస్తవులు ఆచరించినది రహస్యము మతములు మరియు/లేదా యూదుల ఆచార ప్రక్షాళనలలోనుండి "అప్పుతెచ్చుకున్నవని" వారన్నారు. క్రొత్త నిబంధన బాప్తిస్మానికిని – యూదుల ప్రక్షాళనలకు అన్య మత ఆచారాలకును సంబంధం లేదు. వీటిని జాబితాగా వేయడం అవసరం. రోమా 6ను వ్రాయించడానికి పరిశుద్ధాత్మ పౌలును ప్రేరేపించాడని ఎరిగితే చాలు. బైబిలులో మనం చదివే బాప్తిస్మం దేవునినుండియే గాని – నరునినుండి కలిగింది కాదు.

### సూచనలు

[1]1989 ప్రాంతంలో ఒక సువార్తికుడు ఈ కథను నాకు చెప్పాడు: Melvin Daniels. [2]*Hagiasmos, hagios* సమాచారం ఈ క్రింది దానిమీద ఆధారపడింది *The Analytical Greek Lexicon* (London: Samuel Bagster & Sons, 1971), 3; W. E. Vine, Merrill F. Unger, and William White, Jr., *Vine's Complete Expository Dictionary of Old and New Testament Words* (Nashville: Thomas Nelson Publishers, 1985), 307, 544-45. [3]Richard Rogers, *Paid in Full: A Commentary on Romans* (Lubbock, Tex.: Sunset Institute Press, 2002), 86. [4]R. C. Bell, *Studies in Romans* (Austin, Tex.: Firm Foundation Publishing House, 1957), 49. [5]This idea was taken from Jim Hylton, *Just Dying to Live* (Kalamazoo, Mich.: Master's Press, 1976), 49. [6]ఈ పాఠము పరిచయం చేయుటకు మీ ప్రాంతంలోని ప్రజలకు తెలిసిన ఉదాహరణను ఉపయోగించు. [7]D. Stuart Briscoe, *Mastering the New Testament: Romans,* The Communicator's Commentary Series (Dallas: Word Publishing, 1982), 131; F. F. Bruce, *The Letter of Paul to the Romans,* The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1985), 127. [8]Sermon preached by Glen Pace at Judsonia church of Christ, Judsonia, Arkansas, n.d. (c. 2001). [9]Briscoe, 130. [10]Quoted in Bruce Barton, David Veerman, and Neil Wilson, *Romans,* Life Application Bible Commentary (Wheaton, Ill.: Tyndale House Publishers, 1992), 114.

[11]Hylton, 49. [12]John R. W. Stott, *The Message of Romans: God's Good News for the World,* The Bible Speaks Today series (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1994), 168. [13]*The Analytical Greek Lexicon,* 65. [14]Warren W. Wiersbe, *The Bible Exposition Commen-*

*tary,* vol. 1 (Wheaton, Ill.: Victor Books, 1989), 531. [15]Douglas J. Moo, *Romans,* The NIV Application Commentary (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 2000), 196. [16]Stott, 173. [17]Moo, 196. [18]Bruce, 128. [19]"క్రీస్తునందున్న" ఆశీర్వాదములు ఈ క్రింది దానియందు పేర్కొనబడ్డాయి Jimmy Allen, *Survey of Romans,* 4th ed., rev. (Searcy, Ark.: By the author, 1973), 64. [20]William Barclay, *The Letter to the Romans,* rev. ed., The Daily Study Bible Series (Philadelphia: Westminster Press, 1975), 86.

[21]James Macknight, *A New Literal Translation, from the Original Greek of All the Apostolical Epistles with a Commentary and Notes* (N.p.: n.d.; reprint, Grand Rapids, Mich.: Baker Book House, 1984), 84. [22]Barclay, 84. [23]Macknight, 85. [24]Anders Nyguen, *Commentary on Romans* (Philadelphia: Fortress Press, 1949), 233-34. [25]Moo, 204; James D. G. Dunn, *Baptism in the Holy Spirit* (London: SCM, 1970), 145. [26]Bruce, 129. [27]Walter W. Wessel, notes on Romans, *The NIV Study Bible,* ed. Kenneth Barker (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1985), 1713. [28]"నడక" అనేది "క్రైస్తవ జీవిత లక్షణానికి నిలకడగాను, క్రమముగాను అభివృద్ధికి రూపకాలంకారమైయుంది" (Morris, 249). [29]Adapted from Glen Pace, sermon preached at Judsonia church of Christ, Judsonia, Arkansas, n.d. (c. 2000). [30]Augustine (A.D. 354-430), a noted Latin church father – అతని గూర్చిన ఈ కథ పలు స్థలాలలో చెప్పబడుతుంది.

[31]Coy Roper, "The Great Transformation," *Truth for Today* (August 1988): 3.